# మిడ్‌నైట్ ఛానెల్

## ఎం.ఆర్.రాజీ

స్లీపర్‌కోచ్‌లో హైవే మీద ప్రయాణిస్తుంటే, ఆకాశంలో ఫ్లయిట్‌లో వెళ్తోన్న ఫీలింగ్ కలుగుతోంది. అనుకోకుండా మా బావమరిది పెళ్లి కుదరడంతో భార్యతో సహా విజయవాడ స్లీపర్‌కోచ్‌లో బయలుదేరాను.

## స్లీపర్‌కోచ్

గత ఆరేళ్లుగా హైదరాబాద్ సరిహద్దులు దాటని నేను నా శ్రీమతి కోరికను కాదన లేక, ఆవిడ పోరు భరించలేక యిలా స్లీపర్ కోచ్‌లో బయలుదేరాను. ఈ బస్సు చూసాకా నెలకోసారైనా విజయవాడ దీనిలో వెళ్లి రావాలనిపిస్తోంది. కేవలం ఇరవైఆరు మంది పడుకోడానికి వీలుగా బెడ్‌లు, అంద మైన పరదాలతో నీట్‌గా, డీసెంట్‌గా ఉంది. హాయిగా నైట్ డిన్నర్ చేసి కోచ్ ఎక్కితే తెల్లారేసరికి విజయవాడలో ఉంటాం.

ఏ.సి. చల్లదనం, మ్యూజిక్ సిస్టమ్‌లో నుంచి వచ్చే లైట్ మ్యూజిక్...చాలా ఆహ్లాదంగా ఉంది.

నా శ్రీమతిని ఈ విషయంలో థాంక్స్ చెప్ప కుండా వుండలేకపోయాను. "ఏవండీ! ఈ బస్సు బావుంది కదండీ!" అంది శ్రీమతి.

"నీలానే ముద్దుగా, బొద్దుగా వుందోయ్" అంటూ జోకేశాను. నవ్వి వూర్కుంది. తనలో నాకు నచ్చే విషయమే అది. అలగడం, మొహం మాడ్చటం లాంటి పనులు చేయదు. ఒకోసారి నేను తెలియక 'హర్ట్' చేసినా క్షమించే స్తుంది. తనని ముద్దుగా 'రాజీ' అని పిలుస్తాను. మరీ ముద్దొస్తే "బుద్దూ" అంటాను. నా సర్వ సైత్యాలనూ ప్రేమగా భరియించగలిగే- నా ఓన్లీ శ్రీమతంటే మహా ఇష్టం నాకు.

రాత్రి తొమ్మిది దాటింది.

ఆరోజు పున్నమి అనుకుంటా. బస్సు విండోకున్న పరదాని తొలగించగానే ఆకాశంలో నిండు చందమామ దర్శనమిచ్చింది. ఆ వెన్నెల కిరణాలు గ్లాస్ విండో గుండా పడి వెలుగు వస్తోంది. ఆ దృశ్యము ఎంత బావుందో. శ్రీమతి ఒడిలో తలపెట్టి కిటికీలో నుండి కనపడుతోన్న చంద్రుణ్ణి, వెన్నెలనీ గమనిస్తూ పడుకున్నాను.

ఎంత చక్కని వాతావరణం.

స్పందించే హృదయం ఉండాలే కానీ ప్రకృతిలో అన్నీ అందాలే.

బస్సు ఏదో స్టాండ్‌లో ఆగింది.

మాది నలుగురు ఉండే కూపే కనుక మిగతా ఇద్దరూ ఇక్కడ ఎక్కుతారనుకున్నాను.

అలాగే ముందుగా ఓ అమ్మాయి ఎక్కింది.

వెన్నెల కిరణాల్లా ఆ అమ్మాయిని చూసిన నేను ఆమె అందానికి ఆశ్చర్యపోయాను. చాలా బావుంది. నా గురించి నేను, నా వీక్నెస్ చెప్పకోకూడదు కానీ, నిజం చెప్పాలంటే అంద మైన అమ్మాయిలంటే బోల్డు యిష్టం. అలా అని వాళ్లనెవర్నీ ట్రాప్‌లో వేయాలని కాదు. ఆ అందాన్ని చూసి తరించాలని...

కళ్లలో ఏదో అయస్కాంత శక్తి వున్నట్టుంది. పెదవులు మౌనంగా ఉన్నాయో, అల్లరిగా నవ్వు తున్నాయో అర్థం కావడం లేదు. పెదవుల విరుపులో అంత అందం. ఆమె సీట్‌లోకి ఎంటర్ కాగానే చక్కని పరిమళం. ఆమె లేత పాదాలు, కాళ్లకు మువ్వల పట్టీలు... తల కదిల్చినపుడు అటు, ఇటు చెవులకు వూగే జుంకాలు... మెడలో అందం, చేతికాళ్లు సన్నగా పొడుగ్గా వున్నాయి. కాటన్ చీరలో బుట్టబొ మ్మలా వుంది. పొడుగాటి ఆమె జడలో విచ్చుకున్న సన్నజాజులు.

ఓవైపు మా ఆవిడ చూస్తోందన్న భయం, మరోవైపు ఆ అమ్మాయిని చూడాలన్న ఆరాటం.

ఆమె ఎయిర్ బాగ్‌ని రెండు చేతులతో ఎత్తి పెడుతున్నపుడు చూసాను ఆమె నడుమీద్ద కంది బద్దంత వుట్టుమచ్చని. చీరకి, జాకెట్‌కి ఉన్న ఆ సన్నని మడత మీద నల్లగా, ముద్దుగా ఉన్న ఆ పుట్టు మచ్చలో ఉన్న ఆ అమ్మాయిని చూస్తే మొత్తానికి మహా టెమ్టింగ్‌గా వుంది.

నాది, మా ఆవిడది లోయర్ బర్త్‌లు. ఆ అమ్మాయి నిదానంగా అప్పర్ బర్త్ పైకి వెళ్లి పోయి బెడ్‌లైట్ కాంతి తోనే ఏదో బుక్ చదవడం మొదలుపెట్టింది. పొడుగాటి ఆమె జడ, ఆ జడలోని జాజులు కిందకు వాలి మహా రొమాంటిక్‌గా ఉన్నాయి.

* * *

మరి కాసేపటికే ఓ ముసలాయన వచ్చి



ఆ అమ్మాయి ఎదురుగా ఉన్న అప్పర్ బెర్త్ ఎక్కాడు. కాసేపటి తర్వాత...


ఓ దాబా దగ్గర బస్సాగింది.

అక్కడే పావుగంట బస్సు ఆపుతారు. కొంత మంది టీ తాగటానికి దిగారు. సిగరెట్ కాల్చే వాళ్లు సిగరెట్ పొగపీల్చి మరీ వస్తున్నారు. నాకే అలవాట్లూ లేకపోవడంతో బుద్ధిగా నా శ్రీమతికి చిప్స్ పాకెట్ తీసుకు వచ్చి పడుకున్నాను.

రాజీకి కూడా నిద్ర వస్తోన్నట్టుంది.

"ఏయ్ అప్పుడే నిద్రా?" అన్నాను.

"పదకొండవుతూంది కదండీ" అంది ఆవలిస్తూ. నిజం చెప్పొద్దు. నా శ్రీమతి అలా ఆవలిస్తోంటే ఆ చేతులు పైకి పెట్టే భంగిమ భలే ముద్దొస్తుంది. యింట్లో అయితే గభాలున వంగి ముద్దు పెట్టుకునే వాడిని.




"ఏమోయ్...నువ్వు యివ్వడు భలే రొమాం టిగ్గా వున్నావు..."సిన్సియర్‌గానే అన్నాను.

"అబ్బ... మీకెప్పుడూ అదే యావ..." అంది ముద్దుగా విసుక్కుంటూ.

"అవునూ... గుడ్‌నైట్ చెప్పవా?"

"గుడ్‌నైట్ "అంది.

"అబ్బ...ఆ గుడ్‌నైట్ కాదోయ్..."

"మరి?"

"అదే... ఆ... గుడ్‌నైట్..." మెల్లిగా అన్నాను.

నా వైపో సీరియస్ లుక్కేసింది. "యిది బస్సు... మన బెడ్రూం కాదు" అంది చిరుకో పంగా.

"మరే... నేను మన బెడ్రూమే అనుకున్నాను. అయినా బెడ్రూం అయితేనేం... బస్సులో కూపే అయితే నేం... కట్టుకున్న మొగుడికి 'గుడ్‌నైట్' చెప్పే హక్కు లేదా? లేదంటే చెప్ప.. బస్సాపించి, ఆ బస్సు డ్రైవర్‌నే అడుగుతా. .." నేను బెట్టు చేసి అన్నాను.

వెంటనే తన చేత్తో నోరుమూసి "అలాగే మహానుభావా. కాసేపయితే లైట్లు తీసేస్తారు. అప్పుడు మీకు గుడ్‌నైట్ చెబుతా మన పద్ధతిలో" అంది బుజ్జగింపు ధోరణిలోకి వచ్చి.

ఈ విషయంలో నాది మొండి పట్టుదల.

"మీ ఒంట్లో ఎర్ర రక్తకణాల కన్నా, రొమాం టిక్ కణాలు ఎక్కువని" మా బుద్ధూ... అదే నా శ్రీమతి అంటూంటుంది. గుడ్‌నైట్ అంటే పెదవులపై, నుదిటిపై, నడుం ఒంపుపై వరు సగా పెట్టే ముద్దుల వరంపర. రోజూ పడుకునే ముందు నాకదో అలవాటు. మొదట్లో ఈ అల వాటు బావుంటుందన్నవుడు, ప్రపంచంలోని అసహ్యం అంతా తన మొహంలానే వున్నట్టు ఓ ఎక్స్‌ప్రెషనిచ్చి "యాక్" అనేది వామిటింగ్ సెన్సేషన్ వస్తుందన్నట్టు...

చెప్పానుగా...

మనిషి అలా అన్నా, మనసు మాత్రం వెన్నే. నేను బాధపడితే చూడ్లేదు. మళ్లీ తనే దగ్గరకి తీసుకుంటుంది. షీ ఈజ్ మై బెటరాఫ్...బె స్టాఫ్...

* * *

క్రమంగా నాకు నిద్ర రాసాగింది. కిటికీకున్న పరదాలను దగ్గరకు లాగి నా బెర్త్ మీదకి వెళ్లాను. లైట్స్ ఆఫ్ చేశారు బస్సులో.

కూపేలో జర్నీ చాలా ప్లజంట్‌గా ఉంది.

నాకెందుకో పై బెర్త్‌లో వున్న అమ్మాయిని ఓసారి చూడాలనిపించింది. అయినా నాలోని మరో మనిషి అది మంచిది కాదని వార్నింగి చ్చాడు.

మా ఆవిడకి మా టైప్‌లో గుడ్‌నైట్ చెప్పవం దుకేమో ఎంతకీ నిద్ర పట్టలేదు.

ఎప్పటికో చాలా సేపటికి నిద్రలోకి జారాను.

* * *

చాలాసేపటి తర్వాత ఎప్పుడో మెలకువ వచ్చింది. రావడంతోనే మా ఆవిడకి 'గుడ్‌నైట్' చెప్పాలనిపించింది నా పద్ధతిలో.

మెల్లగా దగ్గరకెళ్లాను ఆమె బెర్త్ దగ్గరకి.

రాజీ నిద్రపోతున్నట్టుంది. సరిగ్గా ఏదీ కనిపిం చడం లేదు. మసక మసగ్గా ఉంది. "రాజీ..." పిల్చాను లోవాయిస్‌లో.

రిప్లయ్ లేదు.

"బుద్ధూ...!" మళ్లీ పిల్చాను ముద్దుగా.

"నో రెస్పాన్స్...!" గుడ్‌నైట్ చెప్పక ముందే నిద్రపోతావా!

నీ పని ఇలా కాదన్నట్టు...

మెల్లిగా కిందికి వంగి, నుదుటి మీద పడిన వెంట్రుకలను పైకి జరిపి ముద్దు పెట్టుకు న్నాను. తర్వాత పెదవుల మీద, నా చేయి అప్రయత్నంగా నడుం ఒంపు దగ్గరికి వెళ్లింది. అక్కడ గట్టిగా ముద్దు పెట్టుకున్నాను. నడుం సన్నగా సాగి నటపించింది. ఎందుకో నాకు నా భార్య దగ్గర... ఆ టచ్చింగ్‌లో ఏదో రిలీఫ్. ఎన్ని గంటలు... రోజులు... సంవత్సరాలు... అవసరమైతే జీవితకాల పర్యంతం అలానే ఆ నడుం ఒంపులో తలపెట్టి వుండిపోవాలనిపి స్తుంది. తనంటే నాకు అంతప్రేమ. తనకీ అంతే.

రాజీ కదలడం లేదు. మెల్లిగా పక్కకు జరిపి, నడుం మీద చేయేసి పడుకోవాలన్న కోరికను బలవంతంగా అణుచుకున్నాను. మెల్లగా పమిట తొలగించి గుండెల దగ్గర గట్టిగా ముద్దు పెట్టుకుని తిరిగి కొంగు కప్పే సాను.

బలవంతాన నా బెర్త్ దగ్గరకి వచ్చాను. తీయని అనుభవానికేమో నా కళ్లు మూతలు పడుతున్నాయి. నిద్ర... వ.. ట్టే...సిం...ది.

* * *

"ఏవండీ..." రాజీ పిలుపుతో కళ్లు తెరిచాను.

ఎదురుగా బుద్ధూ (మా ఆవిడ).

"హలో...గుడ్మార్నింగ్..." అన్నాను చిర్నవ్వుతో.

యింకా పూర్తిగా తెల్లవారనే లేదు.

"ఏంటీ... కోపమా" అంది నా పక్కనే కూచుంటూ.

"ఎందుకూ?"

"రాత్రి గుడ్‌నైట్ మన భాషలో చెప్పలేదని... సారీ... నిద్ర పట్టేసింది. పై బెర్త్ మీద అమ్మాయి వచ్చి... 'ఏవండీ. .. నాకు పైన పడుకోవడం భయం' అంటే, మిమ్మల్ని పైన పడుకోమందామనుకున్నాను. నిద్రలో ఉన్న మిమ్మల్నెందుకు డిస్టర్బ్ చెయ్యడం అని నేనే పైకెళ్లి పడుకున్నాను. నిద్ర పట్టేసింది. సారీ... కావాలంటే రాత్రి తాలూకూ 'గుడ్‌నైట్ డిన్నర్' యివ్వడిచ్చేస్తా..." అంటూ నా తలను గుండె లకు ఆన్చుకొని, ఆ తర్వాత తన నడుం ఒంపులో సేద తీర్చి, నుదిటి మీద ముద్దు పెట్టింది.

నా కళ్లలో నీళ్ళు తిరిగాయి. నేనంటే నా బుద్ధూకి ఎంత ప్రేమ. కానీ నాకు మింగుడు పడని విషయం... బెర్త్‌లు మార్చుకున్న సంగతి నాకు తెలీక రాజీయే అనుకుని ఆ అమ్మాయికి ముద్దులు పెట్టడం. రాజీకి ఎలా చెప్పాలి? నేను తేలు కుట్టిన దొంగనే అయ్యాను. పాపం... ఆ అమ్మాయి ఏమనుకుందో... అల్లరి చేస్తే బావుం డదని వూర్కొని వుంటుంది. పొద్దున లేవగానే 'సారీ' చెప్పాలని గట్టిగా నిర్ణయించుకున్నాను.

ఎంతయినా నేను కాసింతయినా మంచి వాడినిగా.

* * *

తెల్ల వారింది.

ఆ అమ్మాయి కూడా విజయవాడలోనే దిగాలి.

మా ఆవిడకు లగేజీ యిచ్చి ముందు దిగ మన్నాను. తను దిగింది. నేను దిగబోతూ ఆ అమ్మాయి వైపు తిరిగి ఆమెకు మాత్రమే వినిపించేలా...

"సా..రీ..రాత్రి నా వల్ల అనుకోని పొరపాటు జరిగింది" అన్నాను సిన్సియర్‌గా.

"నేనే మీకు 'థాంక్స్' చెప్పాలి" అనేసి దిగిపో యింది. షాకయ్యాను నేను.

* * *

హలో... నా పేరు తన్మయి. ఇందాక ఆ పెద్ద మనిషి 'సారీ' చెప్పింది నాకే. మా అక్కయ్య దగ్గరకి హైదరాబాద్ వెళ్లిన నేను, వారం రోజులుండి విన్నవే స్లీపర్ కోచ్‌లో విజయవాడ బయల్దేరాను. కూపేలో అతనూ ఉన్నాడు. నా ఎదురు బెర్త్‌లో ముసలతను, కింద బెర్త్‌లో అతనూ, అతని భార్య...

ఆ జంటను చూస్తే ముచ్చటేసింది. ముందు భార్యా విధేయుడేమో అనుకున్నా, అది అవునో కాదో కానీ, అతని కాస్త రొమాంటిక్ సెక్స్ వుందని, ఆ టాలెంట్‌లో అతను ఆరితేరాడని అర్థమైంది. అప్పుడప్పుడు నా వైపు దొంగ చూపులు చూస్తున్నాడు. పద్దెనిమిదేళ్ల పెళ్లి గాని, అందమైన ఆడపిల్లను అతను అందంగా, పొడుగ్గా హీమాన్‌లా ఉన్నందు వలనేమో నాకు చూడగానే వచ్చాడు. 'భర్తంటే' ఇలా ఉండాలనుకున్నాను. అతని కళ్లలో అట్రాక్షన్. అతని చిర్నవ్వులో ఏదో స్పెషాలిటీ. అతను తన భార్యపై చూపించే ఎఫెక్షన్‌లో సిన్సియారిటీ...ఒక్కసారి అతడి దగ్గరకి వెళ్లి గట్టిగా వాటేసుకొని, ముద్దు పెట్టేసుకొని, అల్లరి చేయాలనిపించింది. అంత ముద్దొచ్చాడు నాకు.

నేనంతగా అతణ్ణి చూడగానే టెమ్ట్ అయి పోవడానికి ఓ కారణం ఉంది. మొన్న మా అక్కయ్య ఇంట్లో, ఆ రాత్రి బెడ్రూంలో అనుకోకుండా అక్కయ్యనూ, బావనూ చూడ కూడని పరిస్థితిలో చూశాను. రెండే రూముల పోర్షన్...

దాహమేసి కిచెన్‌లోకి వెళ్లబోతూ వారి బెడ్రూం కిటికీలో నుండి నేను గమనించిన దృశ్యం... నా వయసును, పరువాన్ని ఉర్రూత లూగించింది.

అక్కయ్య... బావ... ఇద్దరూ... బర్త్‌డే సూట్‌లో వున్నారు. ఇద్దరి ఒంటిమీద నూలు పోగు లేదు. బావ అక్కయ్యను ఏమేమో చేస్తున్నాడు. అక్కయ్య బావ నడుం చుట్టూ చేతులు వేసి, వేడి నిట్టూర్పులు విడుస్తోంది.

ఆ దృశ్యం చూసిన నాకు ఆ వయసులో ఏం కావాలో అదే అయ్యింది. వెంటనే వెనక్కి వచ్చేసాను. పెళ్లికాని అమ్మాయిని, అందులో వయసులో ఉన్న అమ్మాయిని, నా పరిస్థితి ఎలా ఉంటుందో వూహించండి. నేను అక్కడ వుండటం మా అక్కయ్యకి, బావకూ ఎంత యిబ్బందో అర్థమైంది. తెల్లారి బావ స్నానం చేస్తోంటే, అక్క వెళ్లి టవల్ యిచ్చి రమ్మన్నా వెళ్లలేదు. రాత్రి తాలూకూ దృశ్యమే కదలాడుతోంది. అందుకే యిద్దరూ 'ఎంత బ్రతిమిలాడినా వినకుండా విజయవాడ బయల్దేరాను.

కూపేలో వున్న పై బెర్త్‌లో పడుకోవడానికి భయమేసింది. అతని భార్యని రిక్వెస్ట్ చేస్తే తనెళ్లి పడుకుంది. నాకు నిద్ర పట్టబోతోంది. నా కెందుకో అక్కడ బావ, అక్క ఒకరి నొకరు పెనవేసుకున్న దృశ్యమే కదులాడుతోంది. నా శరీరం అంతా తీయని తాపంతో మునిగింది. వయసటువంటిది మరి.

సరిగ్గా అప్పుడు... నా బెర్త్ దగ్గరకి అత నొచ్చేడు. నా కళ్లు చీకటికి అలవాటు పడ్డం వల్ల, అస్పష్టంగా అయినా కనిపిస్తుంది. అతను నా దగ్గరకి వచ్చి "రాజీ" అని పిలిచేడు. నేను మాట్లాడలేదు. వూపిరి బిగపట్టాను. మళ్లీ "బుద్దూ" అని పిలిచేడు. బెర్త్‌లు మారిన విషయం అతనికి తెలియదు. కనుక అక్కడ వున్నది తన భార్యే అనుకున్న అతను మరింత అడ్వాన్సయి, నా నుదుటిమీద వెంట్రుకలు సరి చేసి ముద్దు పెట్టుకున్నాడు. తర్వాత పెదవుల మీద, నడుం ఒంపు దగ్గర చేయేసాడు. నా ఒళ్లు జల్లుమంది. నా గుండెలు బరువెక్కాయి. నా ఉచ్ఛ్వాస నిశ్వాసలు నాకు వినిపిస్తున్నాయి.

నా నడుం ఒంపులో ముద్దు పెట్టుకొని చాలా సేపు అలాగే వుండిపోయాడు. నాకైతే అతన్ని అలాగే నా మీదకి లాక్కొని నా పద్దెనిమిదేళ్ల పరువాన్ని అతని ముందు పరిచి, అతనితో రొమాంటిక్ గేమ్ ఆడుకోవాలనిపించింది.

నా వయసు కోరికల ఉధృతి అలాంటిది. కానీ అతనేమీ చేయకుండా ముద్దుల ముద్రలతో సరి పెట్టి తిరిగెళ్లి తన బెర్త్‌మీద పడుకున్నాడు.

పాపం... తెల్లారి లేవాక జీవుడికి అసలు సంగతి తెలిసినట్టుంది. నాకు 'సారీ' చెప్పాడు.

కానీ, నేనే అతనికి థాంక్స్ చెప్పాలనిపించింది. ఒకటి అతను అడ్వాన్సయి, తన భార్య నేనే అనుకొని నా శరీర వీణను శృతి మీటి, నా సర్వస్వాన్ని దోచుకోనందుకు... అలా జరిగితే తర్వాత బాధ పడేదాన్నేమో...

రెండు... అతనిచ్చిన ముద్దులన్నీ, ఓ చక్కని అనుభవాన్ని అనుభూతిగా మిగిల్చి నందుకు.

ఓ కన్నెపిల్లకి 'ముద్దంటే' ఎలా ఉంటుందో, ముద్దులోని తియ్యదనమేమిటో తెలిపిన మొదటి మగాడు ఇతనే అనిపించింది.

ఆ ముద్దులో ప్రేమ...

ఆ ముద్దులో దగ్గరితనం...

ఆ టచ్చింగ్‌లో లవ్‌లీనెస్...

ఆ స్పర్శే ఆనందానుభూతిని అందించింది.

అందుకే అతను నాకు సారీ చెప్పినపుడు... 'నేనే మీకు థాంక్స్ చెప్పాలి" అన్నాను.

అతను నాకు జీవితంలో మళ్లీ ఎప్పుడూ కల వడు. కలిసే అవకాశం లేదు. కానీ... 'ముద్దు' ఇంత ముద్దుగా ఉంటుందని చెప్పినందుకు మరోసారి మనసులోనే "థాంక్స్".

### మారిన భక్తి

ఎన్.టి.ఆర్ మీది భక్తితో తెలుగు దేశంలో చేరి, చంద్రబాబుతో పొసగక బి.జె.పి. తీర్థం పుచ్చుకున్న మోహన్ బాబు అదే పంథాలో సినిమా మొదట్లో నెమలిని చూపించడం మానేసి షిర్డీ సాయిబాబాని చూపించేవాడు. ఇప్పుడు తాజాగా 'యమజాతకుడు' సినిమా కోసం సాయిబాబాని మార్చేసి వేంకటేశ్వర స్వామికి భక్తిని ట్రాన్స్‌ఫర్ చేసేశాడు.

